# రాష్ట్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు బీఆర్ఎస్ నిర్ణయం

వాయిస్ టుడే 01:ఆగస్టుబీవీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయడం, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, నగరంలో మెట్రో భారీ విస్తరణ వంటి అంశాల నేపథ్యంలో ఎక్కడికక్కడ సంబరాలు చేయాలని నిర్ణయం

పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ%ఖు=దీ=ూ% టెలికాన్ఫరెన్స్

అనాధల పాలసీని తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కేటీఆర్ సూచన



గౌరవ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నిన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన ప్రజానుకూల నిర్ణయాలను ప్రజల్లోకి మరింత తీసుకువెళ్లేలా ప్రయత్నించాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పార్టీ శ్రేణులను కోరారు. ఈరోజు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జనరల్ సెక్రటరీలు, జిల్లా పార్టీ అధ్యక్షులతో ఒక టెలికాన్ఫరెన్స్ సమావేశాన్ని నిర్వహించారు. దేశ చరిత్రలో ఏ ప్రభుత్వము కూడా గతంలో ఎన్నడూ తీసుకొని విధంగా ఉద్యోగుల పట్ల ఎంతో ఔదార్యంతో తీసుకున్న నిర్ణయాన్ని ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని కేటీఆర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. తాజాగా 21 వేల మంది వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మానవీయతను చాటుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తాజాగా ఆర్టీసీ ఉద్యోగులందర్నీ ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న మానవీయతను చాటి చెబుతుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బస్సు డిపోల ముందర ఆర్టీసీ కార్మికులతో కలిసి సంబరాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు కేటీఆర్ కోరారు. దీంతోపాటు ఒకటి రెండు రోజుల్లో అటు వీఆర్ఏల కుటుంబాలతోను, ఆర్టీసీ కార్మికులతోను ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇన్చార్జి లకు కేటీఆర్ సూచించారు. కేవలం ఉద్యోగుల పట్లనే కాకుండా రాష్ట్రంలో ఉన్న అనాధల అందరిని ఒక పాలసీ కిందకు తీసుకువచ్చి, వారి బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకునేలా తీసుకున్న నిర్ణయం కూడా అత్యంత మానవీయమైన పరిపాలన నిర్ణయం అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు

ఇక రాష్ట్ర రాజధానిలో ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 415 కిలోమీటర్లకు విస్తరించేలా భారీ ప్రణాళికను ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎక్కడికక్కడ బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కేటీఆర్ సూచించారు. ముఖ్యంగా విస్తరణ తర్వాత మెట్రో అందుబాటులోకి వచ్చే నియోజకవర్గాల్లో స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ మరింతగా బలోపేతం అవుతుందని, నగర విస్తరణకు అనేక సానుకూల అంశాలు ఏర్పడతాయన్న అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మెట్రో విస్తరణ పూర్తి అయితే హైదరాబాద్ చుట్టుపక్కలున్న సుదూర ప్రాంతాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతాయన్న విశ్వాసాన్ని ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల వలన ఇబ్బందులు పాలైన ప్రజలకు ఉపశమనం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయంగా ప్రకటించిన 500 కోట్ల రూపాయలు ప్రజలకు ఉపయుక్తంగా ఉంటాయన్న విశ్వాసాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. నిన్న రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పైన ఎక్కడికక్కడ జిల్లా కేంద్రాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి ప్రభుత్వ ఆలోచనలను తీసుకువెళ్లాలన్నారు.



## లాభదాయక ఆయిల్ పామ్ సాగు దిశగా చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 01(వాయిస్ టుడే) లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గుర్రాల రాజయ్యకు చెందిన ఆయిల్ పామ్ తోటలో పర్యటించి, ఆయిల్ పామ్ తోట సాగు చేస్తున్న మిగతా రైతులు గరిగంటి రాజేశం, నిమ్మతి శ్రీను, గుర్రాల లక్ష్మయ్య రైతులతో ఆయిల్ పామ్ తోటతో కలుగు లాభాలు, వాటి పెంపకం పై రైతులను క్షేత్రస్థాయిలో వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లడుతూ, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు నిర్వహిస్తున్న సదస్సులు సత్ఫలితాలనిస్తున్నాయని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి అందించే 4 వేల 200 రూపాయల ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయిల్పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్లు వరకు రాబడి ఉంటుందని, ఎకరం వరికి వినియోగించే నీరు నాలుగు ఎకరాలు ఆయిల్పామ్ తోటకు సరిపెట్టవచ్చని, ఎకరాకు ఏటా లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు పెద్దపల్లి మండలం రాఘవపూర్, పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పరిధిలోని కోర్టు భవన నిర్మాణానికి కేటాయించిన భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భూమిలో స్థలం కోర్టుకు కేటాయించినట్లు బోర్డు ఏర్పాటు చేయాలని, భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు అప్రమత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి.ఆదిరెడ్డి, గుండారం గ్రామ సర్పంచ్ ఆకుల ఓదెలు, పెద్దపల్లి తహసిల్దార్ వెంకటలక్ష్మి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, పాలకుర్తి తహసిల్దార్ ఉమా శంకర్, ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కమాన్ పూర్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు అజ్మీర సురేష్ , యాదగిరి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ORR పేజ్ 2 పథకంలో ఇరవై లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించిన కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి




ఘట్కేసర్, ఆగస్ట్ 01(వాయిస్ టుడే ): పోచారం మున్సిపల్ పరిధిలోని మంగళా వారం నాడు ఇస్మాయిల్ ఖాన్ కూడా లోదాదాపు అంచనా వ్యయం దాదాపు 2కోట్ల 86 లక్షల HMWS ORR పేజ్ 2 లో బాగంగా నిర్మిస్తూన్న 20 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ పనుల ను మంత్రి చామకూర మల్లారెడ్డి విచ్చేసి పరిశీలించడం జరిగింది.పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గుడా మరియు యా%శీ%నం పెట్ల లో ప్రతి కాలనీలో నీటి సమస్య లేకుండా 90% పనులు పూర్తయ్యాయి అని అతిత్వరలో ప్రారంభం కానుండడంతో పనులలో నాణ్యత లోపించకుండా నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని %ూవీఔ% జీఎం ని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,జవహర్ నగర్ మేయర్ కావ్య,వైస్ చైర్మన్ రేద్య నాయక్, కమిషనర్ వేమన రెడ్డి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, నిర్మల, కౌన్సిలర్స్ గొంగాల్ల మహేష్, నర్రి దన లక్ష్మి కశయ్య, సింగి రెడ్డి సాయి రెడ్డి, మెట్టు బల్ రెడ్డి, పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల డిపో మేనజర్ కవితకి వినతిపత్రం అందజేత

### కార్పొరేటర్ – సింగిరెడ్డి పద్మారెడ్డి



చెంగిచెర్ల, ఆగస్ట్ 01( వాయిస్ టుడే ): ఈ రోజు బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి 5వ డివిజన్ వాసులు ఎక్కువగా ప్రయాణించే 18N సికింద్రాబాద్ బస్సు గురించి చెంగించర్ల డిపో మేనేజర్ కవిత ని కలిశారు. కాలనీ వాసులు, స్కూల్ మరియు కాలేజీ పిల్లలు పడుతూ ఉన్నటువంటి బాధలను వివరించి NIN కాలనీ నుండి సికింద్రాబాద్కు 18N బస్సును పునఃప్రారంభించాలని డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. మేనేజర్ కవిత తప్పకుండా నడిచే విధంగా చూస్తామని అన్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెంగిచర్ల డిపో CI అనంత రామ్, తదితరులు పాల్గొన్నారు.




## కాచం కృష్ణమూర్తి గారి స్ఫూర్తితో కూలీ, భూమి పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపు

భువనగిరి(వాయిస్ టుడే 01:ఆగస్టు ) భూమికోసం, భుక్తి కోసం, పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా బక్క చిక్కిన పేదలను ఒకటి చేసి వారి చేత బంధుకూలు పట్టించి సాయుధ పోరాటంలో ముందు నడిచిన సాయుధ పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన భూ పోరాటాల దిక్సూచి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 17వ వర్ధంతి స్ఫూర్తితో పేదలు వ్యవసాయ కూలీలు కూలీ, భూమి పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చినారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 17వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారాములు పాల్గొని మాట్లాడుతూ ఆనాడు వెట్టి చాకిరికి, దోపిడికి, బానిస విధానానికి ఆత్మగౌరవ పోరాటాలు, భూమి బుక్తి విముక్తి పోరాటాలు నిర్వహిస్తే ప్రజలు నేటి వరకు స్వేచ్ఛగా జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. కానీ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన 9 సంవత్సరాల కాలంలో ప్రజలు అనేక రకాలైన బాధలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు, హత్యలకు, అత్యాచారాలకు, సాంఘిక బహిష్కరణలకు గురవుతూ మనుషుల మధ్యన విద్వేషాలు, వివక్షత లాంటి అనేక రకాలైన సమస్యలతో నిత్యము ఆవేదన చెందుతూ అభద్రత భావముతో జీవిస్తున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజల రక్షణ కోసం వారి హక్కులను కాపాడడం కోసం పాటుపడవలసిన బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. భారతదేశాన్ని భారతదేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి మొత్తం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేసి పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ బిజెపి మరోసారి దేశంలో అధికారంలోకి వస్తే ప్రజలకు రక్షణ కరువైతాదని, ఈ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు అప్ప చెప్తారని విమర్శించారు. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం, రజకార్లకు వ్యతిరేకంగా, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ఏ విధంగా నైతే ప్రజలు పోరాటాలు నిర్వహించారు ఈనాడు కూడా అదే స్ఫూర్తితో మతోన్మాద బిజెపిని దేశంలో గద్దె దింపడానికి అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని సీతారాములు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ , వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల నాయకులు వీర్లపల్లి ముత్యాలు, అన్నంపట్ల కృష్ణ, ఎస్.కే. లతీఫ్, జిట్టా అంజిరెడ్డి, మంచాల మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ద



## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మేకల నరేందర్

రఘునాథపల్లి ఆగస్టు01. (వాయిస్ టుడే) గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మేకల నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం అధ్యక్షుడు ఉమ్మాగోని రాజేష్ ఆధ్వర్యంలో గ్రామపంచా యతీ ఉద్యోగ,కార్మికులు చేస్తున్న సమ్మె నేటికి 27వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత కొద్దిరోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని వారు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కొయ్యడ మల్లష్, ముప్పిడి శ్రీధర్, చింత సుశీల స్వామి, బిర్రు లక్ష్మి,,ఎంపీటీసీ బానోతు బిక్షపతి నాయక్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగస్టు 01,23)వాయిస్ టుడే:ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.మంగళవారం రోజు స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో పోలిస్ , సేఫర్ ఇండియన్ రోడ్, ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగలుగుతామన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం కాబట్టి ఎంత ఎక్కువ వేగంగా వెళ్ళినా ఒక రెండు మూడు నిమిషాల్లో ముందు మాత్రమే చేరుకోగలమని కానీ అది ఏదైనా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంతవరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. దురదృష్టవశాత్తు ఎక్కువ మంది యువతే రోడ్డు ప్రమాదాల భారీ పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదంలో జరుగుతున్నాయని కావున యువత వాహన వేగాని నియంత్రణతో నడపాలని అదే విధంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని సూచించారు.ట్రాఫిక్ నియమాలు పాటించనప్పుడు ఏ విధంగా అయితే చలనలు ,జైలు శిక్షలు విధించడం జరుగుతుందో అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు పాటించి సరైన పద్ధతిలో వెళ్లే వారికి కూడా బహుమతులు ప్రధానం చేయడం ద్వారా ఇతరులు మోటివేట్ అయి ట్రాఫిక్ నియమాలు పాటిస్తారనే ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు.రోడ్డు ప్రమాదాలపై అవగాహన ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరిచే విధంగా కృషి చేస్తున్న ఎన్జీవో ఓజా ని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నడుపునప్పుడు హెల్మెట్ ధరించిన వారికి జిల్లా ఎస్పీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఠాణా దివస్

### ప్రజల నుండి స్వయంగా వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల ఆగస్టు 1 (వాయిస్ టుడే): బోయినపల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున "ఠాణా దివస్" కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 109 అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెనువెంటనే అధికారులకు ఆదేశాలు జరిచేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ లపై నమ్మకం కలిగేలా,దివ్యాంగులు, వృద్ధులు,దూరప్రాంతల నుండి తన కార్యాలయనికి రాలేని వారి వద్దకే పోలీస్ సేవలు అందలనే ఉద్దేశ్యంతో "ఠాణా దివస్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని

గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకం అవుతూ గ్రామాలలో శాంతి భద్రతను పరిరక్షణకై కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలని అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని,సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నరు.భూ తగాధాలలో క్రిమినల్ సమస్య ఉన్న ఫిర్యాదులలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించామని,సివిల్ సమస్యకు సంబంధించిన పిర్యాదులను కోర్టు లో పరిష్కరించుకోవాలని దానికోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తాం అన్నారు.ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు మేము పరిష్కరిస్తామని డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు..

వేములవాడరూరల్,టౌన్,ఎల్లారెడ్డిపేట్ : ఇల్లంతకుంటా పోలీస్ స్టేషన్లలో నిర్వహించిన "ఠాణా దివస్" కార్యక్రమంలో వచ్చిన 43 ఫిర్యాదులపై ఎఫ్ఐ ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని,కొన్ని ఫిర్యాదులలో ఇతర శాఖలకు రాయడం జరిగింది అని,కొన్ని పిర్యాదులలో మహిళ సంబంధించిన సమస్యలను జిల్లా షీ టీమ్, సఖి సెంటర్ కి రాయడం జరిగింది అని,కొన్ని పిర్యాదులలో ఇరు వర్గాల వారిని పిలిపించి వారి సమస్యలను పరిష్కరించామని,సివిల్ సమస్య ఉన్న పిర్యాదులలో కోర్టు వెళ్లాలని సూచించమని,కోర్టు ని ఏ విధంగా సంప్రదించలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో మాట్లాడి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ స్వయంగా తమ దగ్గరికి వచ్చి ఓపికతో తమ ఫిర్యాదులు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్న అర్జీదారులు,ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ కృష్ణకుమార్, ఎస్.ఐ మహేందర్ సిబ్బంది పాల్గొన్నారు.